తెలుగు డిజిటల్ పత్రిక

# వేద

(టీ మీడియా అనుబంధం)

అక్షరం ఆయుధం, వార్తే మార్గం

T MEDIA

శుక్రవారం
28
ఆగస్టు 2026

ఎడిషన్: 01
పేజీలు: 4
వెలః: ₹5.00

నిజం నిష్పక్షపాతం | సమాజం కోసం | 24/7 వార్తలు | డిజిటల్ యుగం | సత్యం మా లక్ష్యం

India skills 2026-27

## "డిగ్రీలు అక్కర్లేదు - నైపుణ్యం ఉంటే చాలు!"

టాలెంట్ అనేది ఎవరి సొత్తు కాదు. ఒక్కొక్కరిలో ఒక్కో ప్రతిభ ఉంటుంది. అయితే టాలెంట్‌ను బయటపెట్టాలంటే కొన్నిసార్లు విద్యార్హులు అడ్డం వస్తాయి. దీంతో చాలా మంది వెనకడుగువేస్తుంటారు. ఇకపై ఆ అవసరం లేకుండా కేంద్ర ప్రభుత్వం సూపర్ ఛాన్స్ ఇస్తోంది. యువతలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకే "ఇండియా స్కిల్స్" పేరిట ప్రతి సంవత్సరం పోటీలు నిర్వహిస్తోంది.



### పోటీ ఉద్దేశం:

"ఇండియా స్కిల్స్" దేశవ్యాప్తంగా యువతలో దాగి ఉన్న టాలెంట్‌ను వెలికితీసేందుకు ఉద్దేశించిన కార్యక్రమం. సరైన విద్యార్హులు లేకపోయినా, ఏదో ఓ రంగంలో ప్రాక్టికల్ స్కిల్ ఉన్న వారికి ఈ పోటీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. స్కిల్స్ ఆధారంగా కెరియర్‌ను బిల్డ్ చేసుకోవాలనుకునే యువతకు ఈ కార్యక్రమం మంచి వేదిక.

### 63 విభాగాలలో:

"ఇండియా స్కిల్స్ 2026-27" పోటీలను వివిధ రంగాల్లో నిర్వహిస్తున్నారు. ఈసారి మొత్తం 63 నైపుణ్య విభాగాల్లో యువత ప్రతిభను పరీక్షించుకునే అవకాశం ఉంది. ఇందులో రెండు కేటగిరీలు ఉన్నాయి – సింగిల్, టీమ్.

### విభాగాలు ఇవే:

డిజిటల్ గేమ్ ఆర్ట్, ఎడిటివ్ మేన్యుఫ్యాక్చరింగ్, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్, ఆటోమొబైల్ టెక్నాలజీ, బేకరి, బ్యూటీ థెరపీ, బ్రిక్‌లేయింగ్, క్యాబినెట్ మేకింగ్, కార్ పెయింటింగ్, కార్పెంటరి, కెమికల్ లేబొరేటరి, క్లౌడ్ కంప్యూటింగ్, CNC మిల్లింగ్, CNC టర్నింగ్, కుకింగ్, డెంటల్, డిజిటల్ కన్‌స్ట్రక్షన్, డిజిటల్ ఇంటరాక్టివ్ మీడియా, ఎలక్ట్రికల్ ఇన్‌స్టాలేషన్స్, ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్ టెక్నాలజీ, ఫ్లోరిస్ట్రీ, గ్రాఫిక్ డిజైన్, హెయిర్ డ్రెస్సింగ్, హెల్త్ & సోషల్ కేర్, హెవీ వెహికల్ టెక్నాలజీ, హోటల్ రిసెప్షన్, ఇండస్ట్రియల్ కంట్రోల్, ఇండస్ట్రియల్ డిజైనింగ్, ఇండస్ట్రియల్ మెకానిక్స్, IC టెకనెట్‌వర్క్, ఇంటెలిజెంట్ సెక్యూరిటీ, ఐటి నెట్‌వర్క్ సిస్టమ్ అడ్మినిస్ట్రేషన్, డిజిటల్ టెక్నాలజీస్, హాస్పిటాలిటీ, ట్రాన్స్‌పోర్టేషన్, క్రియేటివ్ ఇండస్ట్రీస్, సైబర్ సెక్యూరిటీ, రోబోటిక్ సిస్టమ్స్, ఎయిర్‌క్రాఫ్ట్ మెయింటెనెన్స్ తదితర రంగాలు.

### ఎంపిక ప్రక్రియ:

జిల్లా స్థాయి → జోనల్ స్థాయి → రాష్ట్ర స్థాయి → ప్రాంతీయ స్థాయి → జాతీయ స్థాయి → అంతర్జాతీయ స్థాయి

గత సంవత్సరం మూడున్నర లక్షల మంది రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈసారి ఈ సంఖ్య పెరగొచ్చు.

దేశవ్యాప్తంగా జరిగే ఈ పోటీలను దశల వారీగా నిర్వహిస్తారు. ప్రతి దశలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు పై స్థాయికి ఎంపికై చివరకు అంతర్జాతీయ వేదికపై దేశానికి ప్రతినిధ్యం వహించే అవకాశం పొందుతారు.

## నేరుగా పదో తరగతి మార్కులతో 25 వేల తపాలా ఉద్యోగాలు..

भारतीय डाक
India Post



- పదో తరగతి అర్హతతో 25,000+ GDS ఖాళీల భర్తీ
- బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, అసిస్టెంట్ బ్రాంచ్ పోస్ట్‌మాస్టర్, డాక్ సేవక్ పోస్టులు
- ఎంపిక – 10వ తరగతి మార్కుల మెరిట్ ఆధారంగా
- దరఖాస్తు ప్రారంభం: సెప్టెంబర్ 2, 2026 నుంచి (ఆన్‌లైన్)
- వయోపరిమితి: 18 – 40 సంవత్సరాలు

### అర్హతలు:

- 10వ తరగతి పాస్ (మ్యాథమెటిక్స్, ఇంగ్లిష్, స్థానిక భాష)
- కంప్యూటర్ పరిజ్ఞానం, సైకిల్ రైడింగ్ తప్పనిసరి
- తెలుగు భాష చదివి ఉండాలి (AP & TS అభ్యర్థులకు)

### వయోపరిమితి సడలింపు:

| SC/ST | OBC | దివ్యాంగులు |
|---|---|---|
| 5 సంవత్సరాలు | 3 సంవత్సరాలు | 10 సంవత్సరాలు |

## 2030 నాటికి 5 కోట్ల ఉద్యోగాలు..!





- 2030 నాటికి EV మార్కెట్ విలువ రూ.20 లక్షల కోట్లు – నితిన్ గడ్కరీ
- 5 కోట్ల ఉద్యోగ అవకాశాలు
- దేశంలో 57 లక్షల EVలు రిజిస్టర్డ్, మార్కెట్‌లో వాటా 7%

### ఎలక్ట్రిక్ బస్సులకు భారీ డిమాండ్

- ప్రతి సంవత్సరం లక్ష ఎలక్ట్రిక్ బస్సులకు డిమాండ్
- ప్రస్తుతం ఉత్పత్తి సామర్థ్యం: 50,000 – 60,000 బస్సులు/సంవత్సరం
- రాబోయే 5 ఏళ్లలో భారత్ ఆటోమొబైల్ పరిశ్రమను ప్రపంచంలో నంబర్ 1గా నిలబెట్టడమే లక్ష్యం